(గత సంచిక తరువాయి)

# నిర్భయ్ నగర్ కాలనీ

## ఫ్రీ డెలివరీ

అప్పుడే చంద్రకాంత్ భార్య మళ్ళీ బాధగా అరవడం మొదలు పెట్టింది ఆటోలో నుంచి.

"బాబ్బాబు! మమ్మల్ని రోడ్ దాటనీయండి సార్! హాస్పిటల్ వరకూ చేరుకున్నాక ఇక్కడిలా ఆపేయడం భావ్యం కాదు" ప్రాధేయపడ్డాడు శ్యామ్యూరావ్.

"అరె! చెప్తుంటే వినవేందయ్యా! మిమ్మల్ని వదిలానంటే నా ఉద్యోగం పోతుంది?"

"చూడండి, ఆపదలో వున్న గర్భవతి ప్రాణం ముఖ్యమా, మీ ఉద్యోగం ముఖ్యమా మీకు?"

అతను ఓ క్షణం ఆలోచించాడు.

"నా ఉద్యోగమే ముఖ్యం" అన్నాడు వెంటనే. "పాతిక వేలు పెట్టి కొనుక్కున్నానిది".

అందరం ఉలిక్కిపడ్డాం.

యాదగిరి మోపెడ్ దిగి నా దగ్గరకొచ్చాడు.

"పోనీ ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌కి తీసుకెళ్దాం భాయ్! పాపం ఆమెకు నొప్పులు బడాయించిపోయినయ్"! అన్నాడు ఆదుర్దాగా.

"ఇక్కడెక్కడుంది నర్సింగ్ హోమ్?" అడిగాను నేను.

"ఆ రెండో స్ట్రీట్‌లో వుంది. వెనక్కు పోదాం పదండి! ఈ గవర్నర్ ఎప్పటికొచ్చేనో, ఏమో?"

అందరం ఆటో తీసుకుని వెనక్కు తిరిగాం.

చంద్రకాంత్ పెళ్ళాం బాధ చూడలేక తనూ ఏడ్చేస్తున్నాడు.

తీరా నర్సింగ్ హోమ్ ఇవతలి చౌరాస్తా దగ్గర కొచ్చేసరికి మళ్ళీ పోలీసులు చాలామంది రోడ్డుకి అడ్డంగా నిలబడి కనిపించారు.

"ఏయ్! ఆటో! రోకో — ఉధర్ రాస్తా బంద్ హై" అరిచాడు ఓ కానిస్టేబుల్.

మా గుండెల్లో రాళ్ళుపడినయ్.

"రాస్తా ఎందుకు బంద్ వుంది?"

"గణేష్ నిమజ్జనం ప్రొసెషన్ వెళ్తోంది - డైవర్షన్ లెఫ్ట్‌కి వెళ్ళిపోండి" అరిచాడు ఓ ఇన్‌స్పెక్టర్.

"కానీ మేము రైట్‌కి తిరిగి ఆ నర్సింగ్ హోమ్ కెళ్ళాల్సార్. చాలా అర్జెంట్! డెలివరీ కేస్" ఆత్రుతగా చెప్పాడు రంగారెడ్డి.

"లెఫ్ట్ కెళ్ళి తిరిగి రండి! కమాన్! ఛలో" మా మాట వినిపించుకోకుండా అరిచాడు.

"కానీ లెఫ్ట్ కెళ్తే ఎక్కడి కెళ్తాం సార్? మళ్ళీ కానిగూడా అంతా తిరిగి రావాలి కదా?"

"ఏయ్ పోతారా లేదా?" లాఠీ తీసుకొస్తూ అరిచాడు ఇంకో కానిస్టేబుల్. చేసేది లేక అందరం లెఫ్ట్‌కి తిరిగిపోయాం.

ఆ సందు ఎక్కడి కెళ్తుందో ఎవరికీ తెలీదు.

చాలాసేపు ఆ సందులో వెళ్ళాక ఆటో కానిగూడా చేరుకుంది.

అక్కడి నుంచి ఎక్కడికెళ్ళాలో ఎవరికీ అర్థం కాలేదు.

"పోనీ కింగ్ కోఠీలో ఇంకో హాస్పిటల్ వుంది. అక్కడి కెళ్దాం" అన్నాడు గోపాల్రావ్.

"దాని కెలా వెళ్ళాలి?"

"తిన్నగా వెళ్ళడానికి వీల్లేదు. వన్ వే!" అన్నాడు ఆటో డ్రైవర్.

"అయితే నారాయణ్‌గూడా మీదుగా వెళ్దాం" అన్నాడు జనార్దన్.

ఊరేగింపు మళ్ళీ నారాయణ్‌గూడా వేపు మళ్ళింది.

హఠాత్తుగా అక్కడ మళ్ళీ పోలీసులు అడ్డంగా నిలబడి కనిపించారు. మాకు కోపం ఆగడం లేదు.

"బహుశా ఇలా భార్యను డెలివరీ కోసం హాస్పిటల్‌కి తీసుకెళ్ళడానికి ప్రయత్నించిన వాళ్ళే నక్సలయిట్స్‌గా మారిపోయి వుంటారు" అన్నాడు రంగారెడ్డి కసిగా.

"ఇటు వెళ్ళడానికి వీల్లేదు!" అరిచాడు కానిస్టేబుల్.

"ఏం? ఎందుకని?"

"వెస్టిండీస్-ఇండియా క్రికెట్ మాచ్ కదయ్యా! ఆ మాత్రం తెలీదా? ట్రాఫిక్ డైవర్షన్."

"అవతల ఆడమనిషి పురిటి నొప్పులతో బాధపడుతోందయ్యా! అర్జంటుగా హాస్పిటల్‌కి తీసుకెళ్ళాలి. మీకే మాత్రం మానవత్వం లేదూ? ఇటు వెళ్ళనివ్వండి మమ్మల్ని" కోపంగా అన్నాడు గోపాల్రావ్.

కానిస్టేబుల్ వినిపించుకోకుండా లాఠీతో మా ఆటో మీద కొట్టాడు.

"ఛలో జల్దీ - ఛలో" అంటూ అరిచేసరికి ఆటో డ్రైవర్ గాబరా పడి ఆటోని యూనివర్సిటీ రోడ్ వేపు తిప్పేశాడు.

"పోనీ తారనాకా మీద నుంచి సికింద్రాబాద్ వెళ్ళి గాంధి హాస్పిటల్లో చేర్పిద్దాం" అన్నాడు చంద్రకాంత్.

అప్పటికే అతని భార్య బాధతో స్పృహతప్పేట్టు కనబడుతోంది. ఆయాసంతో ఒగరుస్తూ అరవడానికి కూడా శక్తి చాలనట్లుంది.

తీరా తారనాకా దగ్గరకెళ్ళేసరికి మళ్ళీ పోలీసులు.


"ఆగండి! రోకో! ఠైరో" అంటూ అరుపులు, విజిల్స్.

"ఏమిటి మళ్ళీ? మీరున్నది జనాన్ని నరకయాతన పెట్టడానికా? ట్రాఫిక్ ఆగకుండా స్మూత్‌గా నడిచేట్టు చూడ్డానికా? మీ కేమయినా బుద్ధుందా అసలు? అవతల ఆడకూతురు పురిటి నొప్పులతో బాధపడుతోందయ్యా అంటే ఒక్క నా కొడుకూ వినిపించుకోరేం?" అంటూ ఎలుగెత్తి అరిచాడు రంగారెడ్డి.

ఆ కేకలతో ఆగిపోయిన జనమంతా మా వేపు తిరిగారు.

యర్రంశెట్టి శాయి

# Maharishi Ayurved




## ఇప్పుడు, మీ బిడ్డ తెలివితేటలను, జ్ఞాపక శక్తిని, పెరుగుదలను మెరుగు పరిచేందుకు ఒక ఆయుర్వేద టానిక్

మానవుని జీవితకాలంలో బహుశా అత్యంత ప్రధానమైన ఘట్టం, జీవితం రూపుదిద్దుకొనే తొలి సంవత్సరాలైన బాల్యం. ఆ కాలంలోనే శారీరక పెరుగుదల, మానసిక పెరుగుదల కూడా అత్యంత వేగంగా ఉంటాయి.

ఇప్పుడు మీ బిడ్డ తెలివితేటలకు, జ్ఞాపక శక్తికి, పెరుగుదలకు తోడ్పడేందుకు ఒక అపూర్వమైన టానిక్.

మహర్షి ఆయుర్వేద్ వారి పిల్లల టానిక్, అమూల్యమైన మూలికల అతి ప్రత్యేకమైన మిశ్రమం. ప్రఖ్యాత వైద్యుల నైపుణ్యంతో తయారు చేయబడింది. ఇది అతి కీలకమైన విటమిన్‌లు. ఖనిజాలు సమకూరుస్తుంది. శరీరానికి కావలసిన అత్యవసర ధాతువులన్నింటిని సమతూకంలో ఉంచుతుంది.




ఈ టానిక్‌ని రోజుకు మూడుసార్లు, ఒక చెమిచాడు చొప్పున తాగిస్తే, శరీరపు రోగ నిరోధక శక్తిని పెంచడమే గాక, జీవకణ ఏర్పాటు ప్రక్రియని మెరుగు పరుస్తుంది.

దీని ఫలితంగా బిడ్డ ఎల్లప్పుడు ఉత్సాహంగా, చురుగ్గా, సంపూర్ణ శక్తితో ఉంటాడు.




దీనికి విద్యార్థి అమృత్ అని పేరు పెట్టడంలో ఆశ్చర్యం లేదు. ఇది మహర్షి ఆయుర్వేద్ వారి కాల పరీక్షకు నిలబడిన అనేక రకాల ఔషధాలలో ఒక భాగం మాత్రమే. ఇవన్నీ కూడా పూర్తిగా ప్రకృతి నుంచి రాబట్టినవే. ఈ ఔషధాలలో ఉబ్బసం, నిద్రలేమి, రక్త క్షీణత, కీళ్ళ వాపు, పులి త్రేన్పులు (ఎంటాసిడ్) వంటి వాటికి మందులు ఉన్నాయి. ఇంకా దగ్గుమందు మొ।



ఇవన్నీ కూడా ప్రఖ్యాత వైద్యుల పర్యవేక్షణలో, నైపుణ్యతతో తయారయ్యాయి. ప్రతీదీ కూడా, యితరత్రా ఎటువంటి చెడు ప్రభావాలు ఉండని అత్యంత పటిష్టమైన ఔషధంగా ప్రపంచమంతటా పేరుగాంచింది.

**అన్ని ప్రధానమైన మందుల దుకాణాలలో దొరుకుతాయి.**

**మహర్షి ఆయుర్వేద్**
ఎ-34 మోహన్ ఇండస్ట్రియల్ ఎస్టేట్,
మథుర రోడ్, న్యూ ఢిల్లీ-110 044.

## విద్యార్థి అమృత్

**మ హ ర్షి ఆ యు ర్వే ద్ — వ్యా ధు లు లే ని స మా జా న్ని ని ర్మి స్తు ం ది.**

చంద్రకాంత్ భార్య అప్పటికే స్పృహ తప్పింది.

"సార్! నా భార్య ప్రాణం పోయేట్లుంది సార్! ఇంక జన్మలో ఆంధ్రప్రదేశ్‌లో పిల్లల్ని కనని ప్రామిస్ చేస్తున్నాను సార్! ఈ ఒక్కసారికీ క్షమించి మా ఆవిడను రక్షించండి సార్!" అంటూ ఏడ్చేస్తూ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కాళ్ళ మీద పడ్డాడతను.

ఇన్‌స్పెక్టర్‌కి మా అందరినీ చూసి జాలివేసినట్టుంది "ఇదిగో చూడండి బ్రదర్! మేమేమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వున్నాం! రోజూ ఈ రైవ్‌కి మన ముఖ్యమంత్రిగారు 'విశ్వామిత్ర' షూటింగ్‌కు ఇటు వెళ్తారని మీకు తెలుసు కదా! తెలిసి కూడా ఈ రోడ్ కెందుకొచ్చారు? ఆయన స్టూడియో కెళ్ళే వరకూ ట్రాఫిక్‌ని వదలడం కుదరదు."

"పోనీ ఈ ఆటో ఒక్కటీ వదిలేయండి సార్ - ప్రమాదస్థితిలో వున్నారంటున్నారుకదా?" పక్కనున్నతను సలహా ఇవ్వబోయాడు.

"ఏయ్ నీ సంగతి నువ్ చూసుకో! అర్థమయిందా? ఈ ఆటోని వదిలామంటే అంతా ప్రమాదస్థితి అంటూ వెళ్ళిపోతారు. మొన్నిట్లనే ఓ యాక్సిడెంట్ జరిగినప్పుడు తలకు దెబ్బలు తగిలినయ్యాని వాడెక్కిన ఆటోని హాస్పిటల్‌కి విడిస్తే ఏమయింది? ఆటో వీల్ విరిగి రోడ్ మధ్యలో పడిపోయింది. ఆటోవాడు,యాక్సిడెంట్‌కి గురయి దెబ్బలు తగిలినవాడూ ఇద్దరూ వచ్చారు. దాంతో 'విశ్వామిత్ర' షూటింగ్ అర నిమిషం లేటయిపోయింది. ఎంత దారుణమో చూడండి."

చంద్రకాంత్‌కి పిచ్చెక్కిపోయినట్టయింది.

హఠాత్తుగా కానిస్టేబుల్ చేతిలోని లాఠీ లాక్కుని పెద్దగా అరుస్తూ పోలీసుల మీదకు దూకాడు.

"అరేయ్ - నా భార్య చావుబ్రతుకుల్లో వుందిరా! నీయమ్మ ప్రారంభోత్సవాలూ, క్రికెట్లూ, దేవుడి ఊరేగింపులూ, సినిమా షూటింగ్‌లూ — కొడకల్లారా — ముందు మనిషిని బ్రతికించండిరా—"

పోలీసులందరూ కలిసి చంద్రకాంత్‌ని పట్టుకుని వాన్‌లో వేసేశారు. ఇద్దరు కానిస్టేబుల్స్ చంద్రకాంత్ కదలకుండా మీదెక్కి కూర్చున్నారు.

# యర్రంశెట్టి శాయితో ముఖాముఖీ



చిక్కు ప్రశ్నలకు చిలిపి జవాబులు రువ్వడంలో చేయి తిరిగిన హాస్యస్రష్ట సమాధానాలు ఇస్తారు.

ప్రశ్నలు పంపవలసిన చిరునామా:
యర్రంశెట్టి శాయి,
ప్లాట్ నెం: 68
ఎల్.బి.నగర్,
లిటిల్ ఫ్లవర్
స్కూల్ వెనుక,
హైదరాబాద్-500 963.

మరో అయిదు నిమిషాల తర్వాత పోలీస్ సైరన్‌తో జీపూ, దాని వెనుక మేనక కారూ, దాని వెనుక విశ్వామిత్ర కారూ, దాని వెనుక తెలుగుదేశం పార్టీ కారూ — అన్నీ వెళ్ళిపోయినయ్.

మేము ఆటో తీసుకుని గాంధీ హాస్పిటల్ వేపు బయల్దేరాం. ఆటో డ్రైవర్ చాలా వేగంగా నడప సాగాడు.

ఆటో కొద్ది దూరం వెళ్ళిందో, లేదో హఠాత్తుగా స్పీడ్ బ్రేకర్ అడ్డు వచ్చింది.

దాంతో బ్రేకింగ్ డిస్టెన్స్ చాలకపోవడం వల్ల ఆటో ఎగిరి పడింది.

మరుక్షణంలో 'కేర్' మంటూ పాపాయి ఏడుపు వినిపించింది.

ఆటో డ్రైవర్ ఆటో ఆపి ఆనందంగా మా దగ్గర కొచ్చాడు.

"నాకు తెలుస్సార్! ఇదే స్పీడ్ బ్రేకర్ దగ్గర ఎనిమిది మంది నా ఆటోలోనే డెలివరీ అయ్యారు. ఇది స్పెషల్ స్పీడ్ బ్రేకర్ సార్! ఎంత నెమ్మదిగా వెళ్ళినా నాలుగడుగులు పైకెగిరి పడేట్లు డిజైన్ చేయించింది మన స్టేట్ గవర్నమెంట్."

మా ఆవిడ ఆటోలో నుంచి తొంగి చూసింది.

"ఏవండోయ్ — ఆడపిల్ల — " అంది నవ్వుతూ. "ఆటో వెనక్కు తిప్పమనండి! ఇంటికెళ్ళిపోదాం!"

ఆటో వెనక్కు పంపించి నేనూ, రంగారెడ్డి, యాదగిరి పోలీస్ స్టేషన్‌కి బయల్దేరాం — చంద్రకాంత్‌ని విడిపించి తీసుకురావడానికి.

◆

వచ్చే వారం
నిర్భయ్ నగర్ కాలనీ -2
చదువుల గారడీ

